సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
జాతీయ తెలుగు దినపత్రిక
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 858 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 18-07-2026

స్విమ్స్ ఉద్యోగ నియామకాల్లో చంద్రబాబు బంధువు

## 'ఆదిశేషయ్య' చక్రం..



- మరో మహా డీఎస్సీ తరహా కుంభకోణం
- బోర్డు, ప్రభుత్వ అనుమతులు లేకుండానే సిలబస్, విద్యార్హతల మార్పు
- 303 పోస్టుల భర్తీపై తక్షణమే ఉన్నత స్థాయి విచారణ జరపాలి

శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (స్విమ్స్) లో పారదర్శకతను పూర్తిగా పక్కనబెట్టి, నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న 303 ఉద్యోగాల నియామక ప్రక్రియ రాష్ట్రంలో మరో మహా డీఎస్సీ తరహా కుంభకోణాన్ని తలపిస్తోందని వైయస్సార్సీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. తిరుపతిలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి అత్యంత సమీప బంధువైన ఆదిశేషయ్య అనే వ్యక్తి స్విమ్స్ విశ్వవిద్యాలయ మిగతా 2లో

## పార్టీ బలాబలాలను బట్టే స్థానిక ఎన్నికల్లో పోటీ ఉంటుంది

ఇప్పుడు అలా కుదరదు.. స్థానిక ఎన్నికలపై నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు!
స్థానిక ఎన్నికల్లో పాత ఫార్ములా వర్తించదన్న నాదెండ్ల మనోహర్
సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసమే వెనక్కి తగ్గామన్న వ్యాఖ్య
జనసైనికుల సమస్యల పరిష్కారానికి 'చర్చావేదిక' ప్రారంభం
వైసీపీ విధ్వంస రాజకీయాలు చేస్తోందని, దుష్ప్రచారం చేస్తోందని ఆరోపణ



ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేడి చల్లారక ముందే స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలైంది. ఇప్పటికే సీఎం చంద్రబాబు స్థానిక ఎన్నికలపై పలు సందర్భాల్లో సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో, సెప్టెంబర్‌లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందన్న ప్రచారంతో ప్రధాన పార్టీలు క్షేత్రస్థాయిలో వ్యూహరచనకు పదును పెడుతున్నాయి. ఈ క్రమంలో అధికారంలో ఉన్న టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిలోనూ స్థానిక ఎన్నికల పొత్తులు, సీట్ల పంపకాలపై చర్చ ఊపందుకుంది. సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించిన మిగతా 2లో

- ★ నరసరావుపేటలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి రుణాల పంపిణీ
- ★ వివిధ వర్గాల లబ్ధిదారులకు రూ.3,216 కోట్ల రుణాలు అందజేత
- ★ కేంద్ర సహకారంతో రాష్ట్రంలోని అధిక వడ్డీ అప్పుల రీషెడ్యూల్ చేశామన్న సీఎం
- ★ 2047 నాటికి ఏపీని హెల్తీ, వెల్తీ, హ్యాపీ సొసైటీగా తీర్చిదిద్దుతామని వెల్లడి
- ★ గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
- ★ పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన 'క్రెడిట్ అవుట్ రీచ్' కార్యక్రమంలో పాల్గొన్నారు.

గత పాలన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని

# కేంద్రమే ఆదుకుంది

**ఈ ఏడాది నీరు వచ్చే అవకాశం కనిపించడంలేదు**

**పల్నాడులో పారిశ్రామిక విప్లవం రావాలి... పేదరికం పోవాలి**




గత ఐదేళ్ల పాలనలో జరిగిన విధ్వంసం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వమే నిలబెట్టిందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్రం అందించిన సహకారంతోనే రాష్ట్రం తిరిగి గాడిన పడుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పల్నాడు జిల్లా నరసరావుపేటలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కలిసి ఆయన 'క్రెడిట్ అవుట్ రీచ్' కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ.. కేంద్రం అందిస్తున్న చేయూత వల్లే రాష్ట్రం ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతోందని అన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులతో పాటు విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలోనూ కేంద్రం రాష్ట్రానికి అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాల కింద 1,03,246 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ రూ.3,216 కోట్ల రుణాలను పంపిణీ చేశారు. మిగతా 2లో

### 2014కు ముందు ఈ పరిస్థితి వస్తే రైల్వే కుప్పకూలేది..



- భారత్‌లో సరికొత్త శకం.. తొలి హైడ్రోజన్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ
- హర్యానాలో తొలి హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ రైలుకు పచ్చజెండా ఊపిన ప్రధాని
- జింద్-సోనిపట్ మధ్య పరుగులు పెట్టనున్న హైడ్రోజన్ రైలు

పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య భీకర యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భగ్గుమంటున్న తరుణంలో భారత్ ఇంధన స్వాలంబన దిశగా ఒక చారిత్రాత్మక అడుగు వేసింది. మిగతా 2లో

## వైసీపీ ప్రభుత్వం చేసిందే ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తోంది

**వైఎస్ జగన్ వారసుడు చంద్రబాబు**

- అమ్మఒడి ఒక్క బిడ్డకే ఇచ్చి వైసీపీ మోసం చేసిందన్న షర్మిల
- కూటమి ప్రభుత్వం కూడా తల్లులను మోసం చేస్తోందని విమర్శ
- మిగతా 20 లక్షల మంది బిడ్డలకు పథకాన్ని అందజేయాలని డిమాండ్




కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. "తల్లికి వందనానికి పంగనామం- బిడ్డలకు ఎగనామం" మిగతా 2లో

## మోదీ, చంద్రబాబు వచ్చాక పరిస్థితులు మారాయి

**నరసరావుపేటలో బ్యాంకుల రుణమేళా**

- హాజరైన నిర్మలా సీతారామన్, చంద్రబాబు
- 2014కు ముందు తమకు కావాల్సిన వారికి రుణాలు ఇప్పించుకునేవారన్న నిర్మల
- ప్రస్తుతం అర్హత ఆధారంగానే రుణాలు ఇస్తున్నట్టు వెల్లడి
- వీధి వ్యాపారులకు ప్రభుత్వమే గ్యారెంటీగా నిలుస్తోందని స్పష్టీకరణ



ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి నేతలు అధికారంలోకి వచ్చాక దేశంలో పరిస్థితులు పూర్తిగా మారాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మిగతా 2లో

## అమెరికా ఓటర్ల డేటాను చైనా దొంగిలించింది.. ఆ కుట్రను బయటపెడతా


- చైనాకు 22 కోట్ల అమెరికన్ ఓటర్ల డేటా
- కీలక ఇంటెలిజెన్స్ సమాచారాన్ని బయటపెడతానన్న ట్రంప్
- ఓటుకు పౌరసత్వ రుజువు తప్పనిసరి చేసే చట్టం కోసం డిమాండ్
- ఆరోపణలను ఖండించిన చైనా



అమెరికా ఎన్నికల వ్యవస్థలో చైనా భారీగా జోక్యం చేసుకుందని, ఏకంగా 22 కోట్ల మంది ఓటర్ల డేటాను తస్కరించిందని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. అమెరికా చరిత్రలోనే ఇది అతిపెద్ద ఎన్నికల డేటా చౌర్యం అని ఆయన అభివర్ణించారు. మిగతా 2లో

## అమెరికా యుద్ధ విమానాల్ని కూల్చేశాం, భారీ నష్టం

- మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది.
- ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. ఎనిమిది మంది ప్రాణాలు తీసిన అమెరికా దాడులకు ప్రతీకారంగా జోర్డాన్‌లో ఉన్న అమెరికా సైనిక విమానాలపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది.



మధ్యప్రాచ్యంలో యుద్ధం మళ్లీ ఉద్రిక్త స్థాయికి చేరింది. ఇరాన్‌పై అమెరికా రాత్రికి రాత్రే జరిపిన వైమానిక దాడులతో ఇరాన్ వార్ మరింత ముదిరింది. మిగతా 2లో

## కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. సీదిరి అప్పలరాజు కొడుక్కి ఒక న్యాయమా?



- పలాస ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్న అనిత
- సీదిరి కొడుకును పిల్లోడని అంటున్నారని మండిపాటు
- అనాటికి కోడికత్తి శ్రీను వయసు ఎంతని ప్రశ్న
- కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. మాజీ మంత్రి కొడుక్కి ఒక న్యాయమా? అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు.

కోడికత్తి శ్రీనుకు ఒక న్యాయం.. మాజీ మంత్రి కొడుక్కి ఒక న్యాయమా? అని హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రశ్నించారు. విజయనగరంలో మీడియాతో మాట్లాడుతూ, మిగతా 2లో

- రాష్ట్రంలో పరిపాలన గాలికెగిరిపోయింది.. బాబు పాలనలో ఎక్కడ చూసినా స్కామ్‌లే
- డీఎస్సీ--2025 ఓ స్కామ్.. స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో అక్రమాలు
- ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న టీచర్లకూ 'టెట్' తప్పనిసరి చేయడం సరికాదు
- రూ.5 వేల కోట్ల ప్రభుత్వ భూములను లోకేశ్ తోడల్లుడికి అప్పనంగా అప్పగించారు
- ప్రజల ఆస్తులను ప్రైవేట్‌కు పప్పుబెల్లాల్లా పంచి పెడుతున్నారు
- రూ.5 వేల కోట్ల విలువైన పోర్టును రూ.1,500 కోట్లకు ఇవ్వడం స్కామ్ కాదా?
- అమరావతి నిర్మాణంలో విపరీతమైన దోపిడీ
- పూలింగ్‌కు భూములివ్వని రైతులపై దారుణాలకు దిగుతున్నారు
- ఇసుక, లిక్కర్, మైన్స్.. దేన్నీ వదలకుండా దోపిడీ చేస్తున్నారు.. ప్రతిచోటా మాఫియానే

రాష్ట్రంలో ఇష్టానుసారంగా

# భూముల పందేరం

**సమస్యలపై ఎలుగెత్తాలి: వైఎస్ జగన్**

**వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ భేటీలో ఎంపీలకు వైఎస్ జగన్ దిశానిర్దేశం**



"రాష్ట్ర ప్రజల ప్రయోజనాలే మనకు ముఖ్యం.. ప్రజా ప్రయోజ నాలు, ప్రజా సముస్యల పరిష్కాం ే లక్ష్యంగా పార్లమెంట్‌లో గట్టిగా మన గళం వినిపించాలి.." అని పార్టీ ఎంపీలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు వైఎస్సార్ సీపీ ఇదివరకే మద్దతు ఇచ్చిందని గుర్తు చేస్తూ.. దాన్ని మరోసారి మిగతా 2లో

## 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తాం



- ఆగస్టు 15కు ముందే అనకాపల్లికి గోదావరి జలాలు
- గోదావరి, నాగావళి అనుసంధానం పూర్తి చేస్తాం
- 'పోలవరం'తో రాష్ట్ర ప్రజలకు భావోద్వేగ బంధం: మాధవ్

పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తిచేసి రాష్ట్ర ప్రజలు, రైతుల దశాబ్దాల కలను నిజం చేస్తామని మిగతా 2లో

## ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోండి

### కొత్తపేట జడ్పీ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రామనరసప్ప



**డోన్ టౌన్,జూలై17,(సీమ కిరణం న్యూస్):** బడి మానేసిన 14 సంవత్సరాల బాల బాలికలకు ఓపెన్ స్కూల్ ను సద్వినియోగం చేసుకోవాలని కోఆర్డినేటర్ రామనరసప్ప విజ్ఞప్తి చేశారు, ఓపెన్ స్కూల్ ప్రచార పోస్టర్ ను పాఠశాల ఉపాధ్యాయులు విడుదల చేసిన సందర్భంగా సెంటర్ 5కోఆర్డినేటర్ రామనర్సప్ప మాట్లాడుతూ అనివార్య కారణాలవల్ల టెన్త్, పరీక్ష ఇంటర్, తరగతులలో మధ్యలోనే చదువు ఆగిపోయిన వారికి, ఈ ఓపెన్ స్కూల్ ద్వారా మళ్ళీ ఈ చదివే అవకాశం వచ్చింది,కావున టెన్త్,ఇంటర్ లలో డైరక్ట్ గా వన్ సిట్టింగ్ లో చదువు పూర్తి చేసుకుని పై తరగతులలో చేరవచ్చు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, పొదుపు సంఘాల మహిళలకు ఇదీ ఓ మంచి అవకాశం అన్నారు, అలాగే పదో తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్ లో చదివి పాస్ అయిన తరువాత అన్నీ ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు, ఓపెన్ స్కూల్ లో అడ్మిషన్లు జరుగుతున్నవి, కావున ఈ ఓపెన్ స్కూల్లో చేరి చదువును పూర్తి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రుడు, లోకనాథ్ రెడ్డి, రమేశ్ బాబు , నారాయణ,రజినీకాంత్ ,జయప్రద, లక్ష్మీదేవి, సువర్ణమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు

## డోన్ ఎంవీఐ కార్యాలయానికి పూర్తి అధికారాలు

### వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్ సేవలు ఇక స్థానికంగానే

### – ప్రజలకు వేగవంతమైన సేవలు



**డోన్ టౌన్, జూలై 17,(సీమ కిరణం న్యూస్):** రాష్ట్ర రవాణా శాఖ ప్రజలకు మరింత వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించాలనే లక్ష్యంతో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని 19 మోటారు వాహన ఇన్స్పెక్టర్ (ఎంవీఐ) కార్యాలయాలకు వ్యక్తిగత వాహనాలు (నాన్-ట్రాన్స్‌పోర్ట్ వెహికల్స్)కు సంబంధించిన అన్ని సేవలను స్వతంత్రంగా నిర్వహించే పూర్తి అధికారాలను కల్పించింది.ఇప్పటి వరకు నాన్-ట్రాన్స్‌పోర్ట్ వాహనాల రిజిస్ట్రేషన్, యాజమాన్య మార్పు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, లెర్నర్స్ లైసెన్స్ (ఎల్ఎల్ఆర్) జారీ వంటి సేవల కోసం సంబంధిత ప్రాంతీయ రవాణా అధికారి (ఆర్‌టీఓ) కార్యాలయం నుంచి అనుమతులు అవసరమయ్యేవి. తాజా నిర్ణయంతో ఇకపై సంబంధిత ఎంవీఐ కార్యాలయాలే ఈ సేవలను నేరుగా అందించనున్నాయి. ఈ నిర్ణయంతో డోన్ ఎంవీఐ కార్యాలయం పరిధిలోని మూడు మండలాల ప్రజలకు విశేష ప్రయోజనం చేకూరనుంది. వాహన రిజిస్ట్రేషన్‌లు, యాజమాన్య మార్పులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఎల్ఎల్ఆర్ తదితర సేవలు స్థానిక కార్యాలయంలోనే వేగంగా పూర్తవుతాయి. దీంతో ప్రజలు ఆర్‌టీఓ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా సమయం, ప్రయాణ వ్యయం ఆదా చేసుకునే అవకాశం లభించనుంది.ఈ నిర్ణయం ద్వారా రవాణా శాఖ సేవలు మరింత వికేంద్రీకరణకు దోహదపడటంతో పాటు ప్రజలకు సులభంగా, త్వరితగతిన సేవలు అందుబాటులోకి రానున్నాయని డోన్ మోటారు వాహన తనిఖీ అధికారి టి. క్రాంతి కుమార్ తెలిపారు.

## వర్షాలు కురవాలని ప్రత్యేక ప్రార్థనలు



**ప్యాపిలి జులై 16 (సీమ కిరణం న్యూస్) :** వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని కోరుతూ శుక్రవారం ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ (సలాతుల్ ఇస్తిస్కా) నిర్వహించారు. ప్రభుత్వ ఖాజీ హఫీజ్ మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రార్థనల్లో పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని, ప్రజలందరికీ మేలు కలగాలని, రైతులకు అనుకూలంగా వర్షాలు కురవాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ హఫీజ్ మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ ప్రార్థనతో పాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.

## ఏఎస్సైగా పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ కి ఘన సన్మానం



**ప్యాపిలి జులై 16 (సీమ కిరణం న్యూస్):** స్థానిక పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఎస్సై నాగార్జున,పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పదోన్నతి అనంతరం నంద్యాలకు బాధ్యతలు స్వీకరించేందుకు వెళుతున్న సందర్భంగా స్టేషన్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో సహచర అధికారులు, సిబ్బంది శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ, కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మల్లికార్జున తనతో కలిసి పనిచేసిన అధికారులు, సహచర సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## వర్షపు చుక్కల కోసం రైతన్న నిరీక్షణ కరువు కాటుతో కన్నీటి గాథ

### ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని వాల్మీకి వెంకటనాయుడు డిమాండ్





**వెల్దుర్తి, జులై 17 (సీమ కిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలంలో వర్షాభావం రైతన్నలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. భారీ పెట్టుబడులు పెట్టి ఖరీఫ్ పంటలు సాగు చేసిన రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నా వర్షపు జాడ కనిపించకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. వర్షపు చుక్కల కోసం ఎదురుచూస్తూ చివరకు కన్నీటి చుక్కలు కార్చే పరిస్థితి నెలకొంది. సాధారణంగా ఈ సమయానికి పంటలు ఏపుగా పెరిగి పూత దశకు చేరుకోవాల్సి ఉండగా, ప్రస్తుతం చాలా పొలాల్లో పంటలు ఇంకా మొక్కల దశలోనే నిలిచిపోయాయి. తగినంత వర్షపాతం లేకపోవడంతో మొక్కల ఎదుగుదల పూర్తిగా దెబ్బతింది. దీంతో కొందరు రైతులు సాగు చేసిన పంటపై ఆశలు వదులుకుని, వేసిన పంటనే ట్రాక్టర్లతో ఎదురు దున్నే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆలస్యం చేయకుండా రైతులను తక్షణమే ఆదుకోవాలని వాల్మీకి ఎస్టీ పోరాట కమిటీ జిల్లా అధ్యక్షుడు వాల్మీకి వెంకటనాయుడు డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.20 వేల నష్టపరిహారం ప్రకటించడంతో పాటు పంటల బీమా, సబ్సిడీలను వెంటనే అందించాలని కోరారు. అలాగే రైతు కుటుంబాలకు ఉచితంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేసి అన్ని విధాలుగా అండగా నిలవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. వర్షాలు కురిసి పంటలు గట్టెక్కాలని, రైతన్న కష్టానికి ఫలితం దక్కాలని మండల రైతులు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం వెల్దుర్తి మండలంలో నెలకొన్న పరిస్థితులు రైతాంగాన్ని తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి.

## పంట బీమా ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లించాలి

### వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి



**ప్యాపిలి, జూలై 17 (సీమ కిరణం న్యూస్) :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతు దగా ప్రభుత్వంగా వ్యవహరిస్తోందని వైఎస్సార్సీపీ రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి మెట్టు వెంకటేశ్వర రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా విమర్శించారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులపై ఎలాంటి అదనపు భారం లేకుండా పంట బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించిందని ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం రైతుల నుంచే బలవంతంగా పంట బీమా ప్రీమియం వసూలు చేయడం దారుణమని అన్నారు.ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొని రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల ధరలు పెరిగి సాగు వ్యయం విపరీతంగా పెరిగిందని, మరోవైపు వర్షాలు కురవక పంటలు ఎండిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇలాంటి సమయంలో రైతుల వద్ద చిల్లిగవ్వ కూడా లేని పరిస్థితుల్లో పంట బీమా ప్రీమియం పేరుతో డబ్బులు వసూలు చేయడం రైతాంగంపై మరింత భారం మోపడమేనని విమర్శించారు. ఖరీఫ్ సీజన్‌లో వర్షాభావం కారణంగా అనేక ప్రాంతాల్లో మొలకలు దెబ్బతిన్నాయని, తిరిగి విత్తనాలు వేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలపై కూడా రైతుల్లో అనిశ్చితి నెలకొని ఉందని, సాగునీటి సమస్యలు, పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు రైతును తీవ్ర సంక్షోభంలోకి నెట్టాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే పంట బీమా ప్రీమియాన్ని పూర్తిగా ప్రభుత్వమే భరించాలని, వర్షాభావ ప్రభావిత ప్రాంతాలను వెంటనే ప్రకటించి ప్రత్యేక సహాయ చర్యలు చేపట్టాలని, ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని, పంట నష్టాలను వెంటనే అంచనా వేసి రైతులకు తగిన పరిహారం చెల్లించాలని మెట్టు వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పుకోవడం కాదు, ఆచరణలో చూపించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఇబ్బంది పెట్టడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇది తగదని మెట్టు వెంకటేశ్వర రెడ్డి అన్నారు. ప్రభుత్వాల తీరు మారకపోతే రైతులు కాడి కింద పడేయాల్సిన పరిస్థితులు దాపురిస్తాయన్నారు. అన్నదాతలు కాడి కింద పడేస్తే దేశ ప్రజలకు ఆహార భద్రత కరువైతుందన్నారు.

## వేతనాలు పెంచే వరకు అదనపు పనులు చేయము

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత

**వెల్దుర్తి, జులై 17, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ అంగన్వాడీ వర్కర్ల గౌరవ వేతనాలను పెంచే వరకు ప్రభుత్వం అప్పగిస్తున్న అదనపు విధులను నిర్వహించబోమని ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత స్పష్టం చేశారు. ఈ మేరకు అత్యవసర పరిస్థితుల నేపథ్యంలో మూడు సంఘాల నాయకులు కమిషనర్‌ను కలిసి సమస్యలు వివరించేందుకు వెళ్లగా, ఆయన నెల్లూరుకు వెళ్లినట్లు అధికారులు తెలిపారు. దీంతో సంయుక్త సంచాలకురాలు ప్రవీణను కలిసి అంగన్వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గౌరవ వేతనాలు పెంచే వరకు నవచేతన యాప్‌లో పనిచేయబోమని తెలిపారు. ప్రస్తుతం ప్రధానమంత్రి మాతృ వందన యోజన, బీఎల్ఓ విధులు, పోషణ , బాల సంజీవిని వంటి పలు యాప్‌లు, అదనపు విధుల కారణంగా తీవ్ర ఒత్తిడికి గురవుతూ ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. అలాగే మిల్క్ ఓటీపీ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, గౌరవ వేతనాల పెంపుపై సంబంధిత మంత్రితో వెంటనే సమావేశం ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ సిబ్బందిపై మోపిన అదనపు పనులను పూర్తిగా ఉపసంహరించుకోవాలని సంయుక్త సంచాలకురాలికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు జె. లలిత, కె. ప్రేమ, ఎన్. సరోజినమ్మ, ఎం. వెంకటలక్ష్మి, సి. వాణి, సీఐటీయూ నాయకులు ఎన్. సీహెచ్. సుప్రజ, రమ తదితరులు పాల్గొన్నారు.





## తప్పుడు వివరాలు సమర్పించిన ఉద్యోగులపై కఠిన చర్యలు తప్పవు








### క్యాడర్ల కేటాయింపు ప్రక్రియను మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలి

### కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి, జూలై 17, (సీమకిరణం న్యూస్) :** స్థానిక క్యాడర్ల కేటాయింపు ప్రక్రియను మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్స్ 2025 ప్రకారం జారీ చేయబడిన డ్రాఫ్ట్ జీవో ప్రకారం సిబ్బంది కేటాయింపుకు సంబంధించిన ప్రిపరేటరీ వర్క్ పై కలెక్టర్ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫైనల్ జీఓ ఇంకా రాలేదని, డ్రాఫ్ట్ జీవో ప్రకారం స్థానిక క్యాడర్లకు ఉద్యోగుల కేటాయింపు ప్రక్రియను మొత్తం 7 దశల్లో నిర్వహించనున్నారన్నారు. మొదటి దశలో క్యాడర్ స్ట్రెంగ్త్, డ్రాఫ్ట్ సీనియారిటీ జాబితాల పరిశీలన చేపట్టి, లీవ్, డెప్యుటేషన్, సస్పెన్షన్, ప్రొబేషన్, ట్రైనింగ్, అనధికార గైర్హాజరులో ఉన్న ఉద్యోగుల వివరాలను కూడా చేర్చనున్నారన్నారు. డ్రాఫ్ట్ సీనియారిటీ జాబితా కేటాయింపుల కోసమే ఉపయోగించబడుతుందని, తప్పుడు వివరాలు సమర్పించిన ఉద్యోగులపై కఠిన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రెండో దశలో డ్రాఫ్ట్ సీనియారిటీ జాబితాను ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణకు 5 రోజుల గడువు ఇవ్వనున్నారన్నారు. ఇదే సమయంలో ఉద్యోగులు తమ ఆప్షన్ ఫారమ్‌లను సమర్పించాల్సి ఉండగా, ఒకసారి ఇచ్చిన ఆప్షన్‌ను తరువాత మార్చుకునే అవకాశం ఉండదని కలెక్టర్ తెలిపారు. మూడో దశలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్--2025 ప్రకారం ఫైనల్ క్యాడర్ స్ట్రెంగ్త్, వర్కింగ్ స్ట్రెంగ్త్ ఆధారంగా స్థానిక క్యాడర్లకు కేటాయింపులు చేపడతారన్నారు. వితంతువులు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఉన్న ఉద్యోగులు, అనారోగ్యంతో ఉన్న పిల్లలు గల ఉద్యోగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ఎస్సీ ఉపవర్గీకరణ మరియు ఎస్టీ ఉద్యోగులకు నిష్పత్తి ఆధారంగా కేటాయింపులు అమలు చేయనున్నట్లు డ్రాఫ్ట్ జీవోలో పేర్కొన్నారన్నారు. డ్రాఫ్ట్ జీవో ప్రకారం, ఉద్యోగులకు స్థానిక క్యాడర్ కేటాయింపు అనంతరం బదిలీ ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి 7 రోజులలోపు సంబంధిత స్థానంలో తప్పనిసరిగా విధుల్లో చేరాల్సి ఉంటుందన్నారు. స్పౌస్ (భార్యాభర్తలు) కేసుల్లో ఉద్యోగులు విధుల్లో చేరిన అనంతరం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఖాళీల లభ్యత (Subject to Vacancy) ఆధారంగా వారి అభ్యర్థనలను పరిశీలిస్తారన్నారు. అయితే స్పౌస్ కేసులపై బదిలీ పొందిన ఉద్యోగులు సంబంధిత క్యాడర్‌లో తమ సీనియారిటీని వదులుకోవాల్సి ఉంటుందని, అక్కడ ఇప్పటికే ఉన్న రెగ్యులర్ ఉద్యోగుల జాబితాలో చివరన చేర్చబడతారని కలెక్టర్ వివరించారు. స్థానిక క్యాడర్ కేటాయింపులో తమకు అన్యాయం జరిగిందని భావించే ఉద్యోగులు సంబంధిత ప్రభుత్వ శాఖ కార్యదర్శికి (గావఎతీముఠీవ్ శీ +శీజవతీఅఎవత్) బదిలీ ఉత్తర్వులు అందిన తేదీ నుంచి 7 రోజులలోపు అప్పీల్ దాఖలు చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్నది డ్రాఫ్ట్ జీవో మాత్రమేనని, తుది (ఫైనల్) జీవో విడుదలైన తర్వాత అందులోని నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన అధికారులు, ఉద్యోగులు జీవో నెం.46, జీవో నెం.54లను పూర్తిగా అధ్యయనం చేసి, సందేహాలు ఉంటే శాఖాధిపతులు లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. తుది జీవో విడుదలైన వెంటనే సంబంధిత గ్రూపుల ద్వారా అందరికీ పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.. వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, నంద్యాల డిఆర్ఓ రాము నాయక్, కలెక్టరేట్ ఏఓ రవి కుమార్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలో దృష్టి మళ్లించి బంగారు గొలుసు చోరీ చెన్నై మహిళ అరెస్ట్



**కర్నూలు క్రైమ్, జూలై 17 , (సీమకిరణం న్యూస్):** దృష్టి మళ్లించి బంగారు పుస్తెల హారాన్ని కత్తిరించి అపహరించేందుకు ప్రయత్నించిన తమిళనాడుకు చెందిన మహిళను కర్నూలు నాలుగవ పట్టణ పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేశారు. కొలిమిగుండ్ల మండలానికి చెందిన ఓ మహిళ పెద్దపాడు నుంచి కర్నూలుకు ఆటోలో ప్రయాణిస్తుండగా, అదే ఆటోలో తోటి ప్రయాణికురాలిగా ఎక్కిన ఓ మహిళ కర్నూలు టౌన్‌లోని గోపి హోటల్ సమీపంలో బాధితురాలు ఆటో దిగుతున్న సమయంలో ఆమె దృష్టి మళ్లించి మెడలో ఉన్న బంగారు పుస్తెల హారాన్ని కత్తిరించి పారిపోవడానికి ప్రయత్నించింది. బాధితురాలి అరుపులు విన్న కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌కు చెందిన బీట్ కానిస్టేబుల్ పీ. రామకృష్ణ వెంటనే అప్రమత్తమై నిందితురాలిని వెంబడించారు. సమీపంలో ఉన్న మహిళల సహకారంతో ఆమెను పట్టుకుని పోలీసుల అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కర్నూలు 4వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో నిందితురాలు ఎసక్కీ అమ్మాల్ (36), భర్త సురేష్, కోవిల్‌పట్టి, తూత్తుకుడి జిల్లా, తమిళనాడుకు చెందినదిగా గుర్తించి అరెస్ట్ చేశారు. నిందితురాలి వద్ద నుంచి సుమారు 2.85 తులాల బంగారు పుస్తెల హారాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు కొనసాగుతోంది.

## దేవరబండ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు దుగ్గిరెడ్డి మధుసూదనరెడ్డి ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన




**డోన్ టౌన్, జూలై 17,(సీమ కిరణం న్యూస్):** మండల పరిధిలోని దేవరబండ గ్రామ సర్పంచ్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దుగ్గిరెడ్డి మధుసూదనరెడ్డి అనారోగ్యం కారణంతో హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో ఓపెన్ హార్ట్ సర్జరీ చికిత్స పొందారు. సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి శుక్రవారం సాయంత్రం హాస్పిటల్ కి వెళ్లి మధుసూదన రెడ్డి ఆరోగ్య సమాచారం తెలుసుకొని, పరామర్శించారు.

## రీ-నీట్ 2026 ఫలితాల్లో కర్నూలు నారాయణ విద్యార్థుల సత్తా

### జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు.. యాజమాన్యం హర్షం






**కర్నూలు ప్రతినిధి, జూలై 17, (సీమకిరణం న్యూస్):** జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించిన విద్యార్థులు కర్నూలు నారాయణ కళాశాలకు మరోసారి గర్వకారణంగా నిలిచారని కళాశాల కోర్ డీన్ డా. పి. లింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జాతీయ పరీక్షల సంస్థ (NTA) విడుదల చేసిన రీ-నీట్--2026 ఫలితాల్లో కర్నూలు నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచారని యాజమాన్యం తెలిపింది. కళాశాలకు చెందిన టి. శ్రీష్ రెడ్డి 637 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంక్ (AI=)--2570 సాధించగా, పి. మధురి 610 మార్కులతో AI=--7199, ఎన్. సారూ నీల్ 603 మార్కులతో AI=--9127, ఎన్. ఆశ్రిత 595 మార్కులతో AI=--11789 సాధించారు. అదేవిధంగా మరెందరో విద్యార్థులు జాతీయ స్థాయిలో విశిష్ట ర్యాంకులు సాధించి కళాశాల ప్రతిష్ఠను చాటారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల కోర్ డీన్ డా. పి. లింగేశ్వరరెడ్డి అభినందించి, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన అధ్యాపకులు, తల్లిదండ్రులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్చి 24, 25 తేదీల్లో బ్యాంకర్ల దేశవ్యాప్త సమ్మె ప్రకటించిన యూఎఫ్‌బీయూ




ఈ నెల 24, 25 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె కొనసాగుతుందని యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ప్రకటించింది. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ తో జరిగిన చర్చలు ఎలాంటి సానుకూల ఫలితాలను ఇవ్వకపోవడంతో సమ్మెపై నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అన్ని కేడర్లలో నియామకాలు, వారంలో ఐదురోజుల పని తదితర డిమాండ్లపై చర్చించేందుకు యూఎఫ్‌బీయూ సభ్యులు ఐబీఏను కలిశారు. ఆయా డిమాండ్లపై ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోలేదని నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ప్రధాన కార్యదర్శి ఎల్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాలతో కూడిన యూఎఫ్‌బీయూ ఇప్పటికే డిమాండ్లపై సమ్మె ప్రకటించింది. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఉద్యోగి, ఆఫీసర్ డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయాలనే డిమాండ్ సైతం ఉన్నది. ఆర్థిక సేవల విభాగం ఇటీవలి సూచనలను ఉపసంహరించుకోవాలని సైతం యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. ఈ ఇన్‌స్ట్రక్షన్స్ ఉద్యోగుల ఉద్యోగ భద్రతకు ముప్పు కలిగిస్తున్నాయని, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆరోపించారు. గ్రాట్యూటీ చట్టాన్ని సవరించాలని, పరిమితిని రూ.25లక్షలకు పెంచాలని, ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇవ్వాలని యూఎఫ్‌బీయూ డిమాండ్ చేస్తున్నది. యునైటెడ్ ఫోర్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్‌లో ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్, నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ ఎంప్లాయీస్, ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన బ్యాంకుల సంఘాలు ఉన్నాయి.

## ఓలా స్కూటర్లపై భారీ రాయితీ

**ఎస్1-ఈ స్కూటర్‌పై రూ.26,750 డిస్కౌంట్**



ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ సంస్థ ఓలా..హోలీ పండుగను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. హోలీ ఫ్లాష్ సేల్‌తో ప్రారంభించిన ఈ ఆఫర్ల కింద ఎస్1 ఈ-స్కూటర్లపై రూ.26,750 తగ్గింపునిస్తున్నది. అలాగే ఎస్1 ఎక్స్‌(జనరేషన్ 2)పై రూ.22 వేలు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. దీంతో ఈ రెండు మాడళ్ల ప్రారంభ ధరలు రూ.89,999, రూ.82,999కి దిగివచ్చాయి. ఈ ప్రత్యేక ఆఫర్లు ఈ నెల 17 వరకు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయని పేర్కొంది. దీంతోపాటు మిగతా ఎస్1 స్కూటర్లపై కూడా రూ.25 వేల డిస్కౌంట్ ఇస్తున్నది. ప్రస్తుతం సంస్థ మూడు రకాల స్కూటర్లను విక్రయిస్తుండగా, ఇవి రూ.69,999 నుంచి రూ.1,79,999 ధరల శ్రేణిలో లభిస్తున్నాయి. వీటితోపాటు కొత్తగా ఓలా స్కూటర్లను కొనుగోలు చేసిన వారికి రూ10,500 వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. దీంట్లో రూ.2,999 విలువైన మూవ్ ఆపరేటింగ్ సిస్టమ్, రూ.14,999 విలువైన వారెంటీని రూ.7, 499కి అందిస్తున్నది. వీటిలో ఎస్1 ప్రోం మాడల్ రూ.1,59,999 నుంచి రూ.1.85 లక్షల మధ్యలో లభించనుండగా, ఎస్1 ప్రో మాడల్ రూ.1,29,999 నుంచి రూ.1,54, 999, ఎస్1 ఎక్స్ మాడల్ రూ.89,999 నుంచి రూ.1,19,999 మధ్యలో ధర నిర్ణయించింది.

## విద్యుత్ బస్సులను ఆర్టీసీఆధ్వర్యంలోనే నడపాలి ఆర్టీసీ జేఏసీ ఎమ్మెల్యే కోట్లకు వినతి




**డోన్ టౌన్, జూలై 17,(సీమ కిరణం న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న విద్యుత్ (ఎలక్ట్రిక్) బస్సులను ప్రైవేటు సంస్థలకు కాకుండా ఆర్టీసీ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని కోరుతూ డోన్ ఆర్టీసీ డిపో జేఏసీ నాయకులు, ఉద్యోగులు స్థానిక ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ, విద్యుత్ బస్సుల నిర్వహణ బాధ్యతను ఆర్టీసీకే అప్పగిస్తే సంస్థ బలోపేతం కావడంతో పాటు ఉద్యోగుల భద్రత, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి, ముఖ్యంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఆర్టీసీ ఉద్యోగుల అభ్యర్థనను ముఖ్యమంత్రి దృష్టికి తప్పకుండా తీసుకెళ్లి, వారి సమస్యపై చర్చిస్తానని హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డోన్ ఆర్టీసీ డిపో జేఏసీ నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా ఎన్నారై అనిల్ కుమార్ గౌడ్

**ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంకుమార్ సహకారంతో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు**

**మౌలిక వసతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం**



**వెల్దుర్తి, జూలై 17, (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, జిల్లాలోనే ఒక ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని ఎన్నారై అనిల్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ. శ్యాంకుమార్ ప్రోత్సాహం, సహకారంతో గ్రామాభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. తాజాగా వెల్దుర్తిలో పర్యటించిన ఆయన, గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న తాగునీటి సరఫరా లోపం, అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, దెబ్బతిన్న రహదారులు, తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు మరియు పారిశుద్ధ్య లోపాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ మౌలిక వసతుల సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేలా ఒక ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ప్రజల సహకారం, ప్రభుత్వ అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని, వెల్దుర్తిని ఇతర గ్రామాలకు ఒక రోల్ మోడల్‌గా నిలిపేందుకు శ్రమిస్తామని చెప్పారు. గ్రామాభివృద్ధి అనేది కేవలం ఒకరిద్దరితో సాధ్యం కాదని, ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు వస్తే వెల్దుర్తి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందని అనిల్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను త్వరలోనే పట్టాలెక్కిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# యోనో లింక్ క్లిక్‌తో రూ.4 లక్షల సైబర్ మోసం...

**బాధితుడికి పూర్తి నగదు తిరిగి అందజేసిన కర్నూలు పోలీసులు**

**గుజరాత్‌లో ఇద్దరు నిందితుల గుర్తింపు --**

**ప్రత్యేక బృందం చాకచక్యంగా పట్టివేత**

**రికవరీ చేసిన రూ.4 లక్షలు బాధితుడు దండు నాగరాజుకు అప్పగింత**

**తెలియని లింకులు క్లిక్ చేయొద్దు..**

**సైబర్ మోసం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయండి : ఎస్పీ విక్రాంత్ పాటిల్**



కర్నూలు క్రైమ్, జూలై 17, (సీమకిరణం న్యూస్): : సైబర్ మోసానికి గురై రూ.4 లక్షలు కోల్పోయిన బాధితుడికి అదే మొత్తాన్ని తిరిగి రికవరీ చేసి అందజేసిన కర్నూలు నాల్గవ పట్టణ పోలీసులు మరోసారి తమ సమర్థతను చాటుకున్నారు. కర్నూలు పట్టణానికి చెందిన దండు నాగరాజు తెలియని యోనో యాప్ లింక్‌ను క్లిక్ చేయడంతో ఆయన మొబైల్ ఫోన్, బ్యాంకు ఖాతా హ్యాక్ అయ్యాయి. దీంతో ఆయన ఖాతా నుంచి సుమారు రూ.4 లక్షలు వివిధ క్రెడిట్ కార్డులకు బదిలీ అయ్యాయి. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సహకారంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితుల ఆచూకీని గుర్తించారు.నాల్గవ పట్టణ సీఐ విక్రమ్ సింహా ఆధ్వర్యంలో ఎస్ఐ చంద్రశేఖర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ జీసస్ సభ్యులుగా ఉన్న ప్రత్యేక బృందం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ వెళ్లి నిందితులు యాసిన్ యూసుఫ్ భాయ్ పిపాడ్వాలా, ఆవేశ్ యాసిన్ పిపాడ్వాలాలను గుర్తించి అదుపులోకి తీసుకుంది. అనంతరం వారిని స్థానిక పోలీసులకు అప్పగించి చట్టపరమైన చర్యలు చేపట్టింది. నిందితుల నుంచి సైబర్ మోసం ద్వారా అపహరించిన రూ.4 లక్షలను రికవరీ చేసి, అవసరమైన చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసిన అనంతరం బాధితుడు దండు నాగరాజుకు నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, ప్రజలు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పిన్ నంబర్లు ఎవరికీ చెప్పవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్ లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# రాబోయేది కోతల కాలమే!

**ఇంకా తగ్గనున్న వడ్డీరేట్లు**

**వచ్చే ద్రవ్యసమీక్షల్లో రెపోరేటు 75 బేసిస్ పాయింట్లు దిగిరావచ్చన్న అంచనాలు**


**ఈ ఆర్థిక సంవత్సరం ద్రవ్యోల్బణం రిజర్వ్ బ్యాంక్ ఆమోదయోగ్య స్థాయిలోనే**


**తాజా నివేదికలో ఎస్బీఐ రిసెర్చ్ వెల్లడి**

రాబోయే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) కీలక వడ్డీరేట్లను గట్టిగానే కోత పెట్టవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ ఎకోరాప్ తమ తాజా నివేదికలో అంచనా వేసింది. ఈ ఏడాది ఏప్రిల్, జూన్, అక్టోబర్ నెలల్లో జరిగే ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన సమీక్షల్లో రెపోరేటును 25 బేసిస్ పాయింట్ల చొప్పున మొత్తం 75 బేసిస్ పాయింట్లు తగ్గించే వీలుందని చెప్తున్నది. గత నెల జరిగిన ద్రవ్యసమీక్షలో దాదాపు ఐదేండ్ల తర్వాత రెపోరేటును ఆర్బీఐ పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే. అంతకుముందు 2020 మే నెలలో చివరిసారిగా తగ్గించారు. ఇప్పుడు రెపోరేటు 6.25 శాతంగా ఉన్నది. కరోనాతో దిగాలుపడిన దేశ ఆర్థిక వ్యవస్థను ఉత్తేజపర్చేందుకు వడ్డీరేట్లను పెద్ద ఎత్తున తగ్గిస్తూపోయిన ఆర్బీఐ.. ఆ తర్వాత ద్రవ్యోల్బణం అదుపు పేరిట వరుసగా పెంచుతూపోయింది. దీంతో 6.50 శాతానికి చేరింది. అయితే వచ్చే ద్రవ్యసమీక్షల్లో వడ్డీరేట్లు తగ్గుతాయన్న సంకేతాలను అప్పటి ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇచ్చారు. అందుకు తగ్గట్టే దాస్ తర్వాత వచ్చిన కొత్త గవర్నర్ సంజయ్ మల్హోత్రా.. ఫిబ్రవరిలో చేపట్టిన తన మొదటి ద్రవ్యసమీక్షలోనే 25 బేసిస్ పాయింట్లు తగ్గించారు. ఈ క్రమంలో వచ్చే ఏప్రిల్, జూన్ ద్రవ్యసమీక్షల్లోనూ వడ్డీరేట్లు 25 బేసిస్ పాయింట్ల చొప్పున తగ్గవచ్చని, ఆగస్టులో విరామం ఇచ్చి అక్టోబర్ సమీక్షలో మళ్లీ 25 బేసిస్ పాయింట్లు తగ్గించవచ్చని ఎస్బీఐ రిసెర్చ్ అంచనా వేస్తున్నది.


# వామ్మో బంగారం ధర ఇంత పెరిగిందా మహిళలకు దిమ్మదిరిగే షాక్











బంగారం ఒక ప్రధాన పెట్టుబడిగా ఉపయోగపడుతుంది. వివాహాలు, పండుగలలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది. ఆర్థిక పరిస్థితులు, భౌగోళిక రాజకీయ సంఘటనలు, డిమాండ్, సరఫరా వంటి అనేక కారణాల వల్ల ఈ ధరలు మారుతూ ఉంటాయి. ప్రపంచ మార్కెట్‌లో ఒడిదుడుకుల కారణంగా. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది. బంగారం ధరలు పరుగులు పెడుతున్నాయి. కేంద్రం బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత బంగారం ధరలు అందనంత ఎత్తుకు చేరుకుంటున్నాయి. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. పెళ్లిళ్లు ఇతర శుభకార్యాలలో బంగారం షాపులన్నీ మహిళలతో కిటకిటలాడుతాయి. తాజాగా మార్చి 14న బంగారం ధరలు భారీగా పెరిగాయి. వెండి కూడా అదే బాటలో వెళుతోంది. ఈ ధరలు రాత్రి 9 గంటల సమయానికి నమోదైనవి మాత్రమే. దేశీయంగా 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై ఏకంగా 11,00 వరకు పెరుగగా, అదే 24 క్యారెట్లపై రూ.1200 వరకు ఎగబాకింది.

1 / 5

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.82,300 ఉండగా, అదే 24 క్యారెట్ల ధర రూ.89,780 వద్ద కొనసాగుతోంది. అంటే రూ.90 వేల చేరువలో ఉంది. రానున్న రోజుల్లో లక్ష రూపాయలు దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం వెండి ధర కిలోపై ఏకంగా రూ.2000 వరకు పెరిగింది. ప్రస్తుతం కేజీ సిల్వర్ ధర రూ.1,03,000 ఉండగా, చెన్నై, హైదరాబాద్, కేరళ రాష్ట్రాల్లో రూ.1,12,000 వరకు ఉంది.

2 / 5

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

ఆర్థిక అనిశ్చితి, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, కేంద్ర బ్యాంకులు బంగారం కొనుగోళ్లు పెరగడం ఈ ర్యాలీకి కారణమయ్యాయి. అమెరికా-చైనా వాణిజ్య యుద్ధం, యూరోపియన్ దిగుమతులపై 200% సుంకాలు విధించాలనే ట్రంప్ నిర్ణయం కారణం కావచ్చు. గత సంవత్సరం కాలంగా ప్రపంచ ఆర్థిక అస్థిరత, కేంద్ర బ్యాంకులు డాలర్ ఆధారిత నిల్వల నుండి దూరంగా ఉండటం వలన బంగారం డిమాండ్ పెరిగింది.

3 / 5

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య పాశ్చాత్య దేశాలు రష్యాపై ఆంక్షలు విధించడంతో కేంద్ర బ్యాంకులు తమ బంగారం నిల్వలను పెంచుకున్నాయి. 2024 లో పోలాండ్, టర్కియే, భారతదేశం అతిపెద్ద కొనుగోలుదారులు. దేశీయంగా, అంతర్జాతీయంగా వివిధ కారణాల వల్ల బంగారం, వెండి ధరలు నిరంతరం హెచ్చుతగ్గులకు లోనవుతాయి. ప్రపంచవ్యాప్త డిమాండ్, కరెన్సీ మార్పిడి రేట్లు, వడ్డీ రేట్లు, ప్రభుత్వ విధానాలు, ప్రపంచ సంఘటనలు వంటి అంశాలు వాటి విలువను గణనీయంగా ప్రభావితం చేస్తాయి.

4 / 5

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

బంగారం స్వచ్ఛతను గుర్తించడానికి అంతర్జాతీయ ప్రామాణీకరణ సంస్థలు హాల్ మార్కులను ఇస్తాయి. 24 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 999 అని, 23 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 958 అని, 22 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 916 అని, 21 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 875 అని, 18 క్యారెట్ల బంగారు ఆభరణాలపై 750 అని రాసి ఉంటుంది. చాలా వరకు బంగారం 22 క్యారెట్లలో అమ్ముడవుతుండగా, కొంతమంది 18 క్యారెట్లను కూడా ఉపయోగిస్తారు. క్యారెట్ 24 మించకూడదు. అలాగే క్యారెట్ ఎంత ఎక్కువగా ఉంటే బంగారం అంత స్వచ్ఛంగా ఉంటుంది.

# సెన్సెక్స్ 1,05,000?

**ఈ ఏడాది డిసెంబర్‌కల్లా చేరవచ్చు**

**మోర్గాన్ స్టాన్లీ అంచనా**



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఉరుముతున్నారు. అంతర్జాతీయ మార్కెట్లు ఒకడుగు ముందుకు, నాలుగడుగులు వెనుకకు అన్నట్టున్నాయి. భౌగోళిక-రాజకీయ ఉద్రికత్తలు ఆందోళనల్ని రేకెత్తిస్తుంటే.. మదుపరులు స్టాక్స్ నుంచి పెట్టుబడుల ఉపసంహరణలకు దిగుతూ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. భారతీయ పరిస్థితులూ ఇందుకు మినహాయింపు కాదు. అయినప్పటికీ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఈ ఏడాది ఆఖరుకల్లా లక్ష మార్కును దాటి 1,05,000 వద్దకు వెళ్తుందన్న ఓ తాజా అంచనా ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారుతున్నది. అవును.. మోర్గాన్ స్టాన్లీ వేసిన ఈ అంచనా ట్రేడ్ వర్గాల్లో హల్‌చల్ చేస్తున్నదిప్పుడు. ప్రస్తుతం సెన్సెక్స్ ఉన్న స్థాయితో చూసినైట్లైతే.. మోర్గాన్ స్టాన్లీ అంచనా 41 శాతం అధికం మరి. గురువారం 74వేల మార్కునూ కోల్పోయింది. ఈ క్రమంలో ఏకంగా లక్ష స్థాయిని దాటేస్తుందని మోర్గాన్ స్టాన్లీ చెప్పడం మిక్కిలి ప్రాధాన్యతను సంతరించుకుంటున్నది. ట్రంప్ టారిఫ్ భయాలతో ఇటీవలికాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాలనే చవిచూస్తున్నాయి. అప్పుడప్పుడు పెరిగినా.. ఆ తర్వాత వచ్చే నష్టాలు ఆ ఆనందాన్ని దూరం చేస్తున్నాయి. అయితే పరిస్థితులన్నీ చక్కబడుతాయన్నట్టుగా మోర్గాన్ స్టాన్లీ చెప్తున్నది. దీంతో మదుపరుల్లో కొత్త ఆశలు చిగురించే వీలుందని స్టాక్ బ్రోకర్లు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**74వేల దిగువకు సెన్సెక్స్**

రియల్టీ, ఐటీ, వాహన రంగ షేర్లలో గురువారం భారీగా విక్రయాలు జరగడంతో వరుసగా ఐదోరోజూ సూచీలు నష్టపోయాయి. 200 పాయింట్లకుపైగా నష్టపోయిన సెన్సెక్స్ 74 వేల దిగువకు పడిపోయింది. చివరకు 73,828.91 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.30 పాయింట్లు కోల్పోయి 22, 397.20 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ల వరుస నష్టాలతో మదుపరులు లక్షల కోట్ల సంపదను కోల్పోతున్నారు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com